క్లుప్తంగా

కంచరానకు కవితా పురస్కారం ప్రదానం



భుజంగరావును పురస్కారంతో సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరానికి చెందిన రచయిత కంచరాన భుజంగరావుకు పల్లా జాతీయ కవితా పురస్కారం–2024ను ప్రొద్దుటూరుకు చెందిన యువ సాహితీ సేవా సంస్థ సోమవారం ప్రదానం చేసింది. భుజంగరావు రచించిన 'నీటి గింజల పంట' (వచన కవితలు)కి అవార్డు దక్కింది. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్య ఎస్.ఈశ్వరరెడ్డి, డాక్టర్ రాధేయ, పి.సి.వేంకటేశ్వరులు, ఏసీ దస్తగిరి, కొమ్మిశెట్టి మోహన్, అవధాని నరాల రామారెడ్డి, సి.వి.రాజగోపాలరెడ్డి క్షత్రీయ సంఘం అధ్యక్షులు బండారు రాఘురామయ్య, డాక్టర్ పల్లా కృష్ణలు హాజరై భుజంగరావును సత్కరించారు.

విలువలతో కూడిన సమాజమే ధ్యేయం



మాట్లాడుతున్న రవికుమార్

శ్రీకాకుళం అర్బన్: విలువలతో కూడిన సమాజ నిర్మాణమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ధ్యేయమని ఆ సంస్థ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. శ్రీకాకుళంలోని ఏపీహెచ్‌బీ కాలనీలోని సంస్థ కార్యాలయంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30వ తేదీన నగరంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. తమ సంస్థ కుల, మతాలకు అతీతంగా విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తోందన్నారు. సమావేశంలో మానవతా కార్యవర్గ సభ్యులు ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, పి.రజనీకాంతరావు, బరాటం లక్ష్మణరావు, అరుణ, టిక్కం రాంగోపాల్, తర్లాడ అప్పలనాయుడు, ఉర్లాం శివతేజ, మాధవి పాల్గొన్నారు.

అరసవల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లి సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో కృష్ణాష్టమిని పురస్కరించుకొని వేడుకలు జరిగాయి. ఆలయ ఈవో రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మల ఆధ్వర్యంలో అనివెట్టి మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీకృష్ణుని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం



లయన్స్‌క్లబ్ హర్షవల్లి నూతన కార్యవర్గం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పర్యావరణ పరిరక్షణకు, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పీఎంజేఎఫ్ గవర్నర్ ఎన్.వి.బి.ఎస్.ఎస్. ప్రసాద్ ప్రశంసించారు. క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. క్లబ్ వ్యవస్థాపకులు, డిస్ట్రిక్ స్టూడెంట్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ కె.ఎన్.ఎస్.వి.ప్రసాద్, జోనల్ చైర్‌పర్సన్ కరణం శోభారాణి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చేపట్టాల్సిన విధులు, కర్తవ్యం గురించి గవర్నర్ ప్రసాద్ వివరించారు. గవర్నర్ సుబ్బరాజు, సూర్యప్రకాష్, రంగనాథ్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో కాగితపు సంచుల పరిశ్రమ నెలకొల్పేందుకు క్లబ్ ప్రతినిధులు చేస్తున్న కృషిని అభినందించారు. క్లబ్ నూతన అధ్యక్షులు వావిలపల్లి జగన్నాథంనాయుడు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, పేదవిద్యార్థుల చదువులు, హంగర్ ఫీడింగ్, ప్రజారోగ్యంపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామన్నారు. హాజరైన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్, సురంగి మోహనరావు, క్లబ్ సెంట్రల్ ప్రతినిధులు బొడ్డేపల్లి సురేష్, సింధూర, బాడాన దేవభూషణరావు, స్వీప్ స్వచ్ఛంద సంస్థ అధినేత కొమ్ము రమణమూర్తి, జేసీఐ అధ్యక్షులు బెందాళం వరలక్ష్మి, పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా వావిలపల్లి జగన్నాథం నాయుడు, సెక్రటరీగా పీఎన్ మణిశర్మ, ట్రెజరర్ లక్ష్మీకాంత్, జాయింట్ ట్రెజరర్ ఎస్.లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా టీఏ చంద్రశేఖర్, పి.మధుబాబు, క్లబ్ సర్వీస్ చైర్‌పర్సన్‌గా ఎ.వెంకునాయుడు, క్లబ్ మార్కెట్ అండ్ కామన్ చైర్‌పర్సన్ కె.పార్వతీశ్వరరావు, క్లబ్ ఎల్‌సీఐఎఫ్ కో- ఆర్డినేటర్‌గా సీహెచ్ శిరీష, క్లబ్ అడ్మినిస్టేటర్ సుమతో మరో 30 మంది సభ్యులు ఉన్నారు.



ప్రత్యేక చట్టం తేవాలి

కోల్‌కత్తాలో జరిగిన సంఘటన మరోసారి జరగకూడదు. ఇందుకోసం అత్యవసర విభాగాల్లో పనిచేసే మహిళల కోసం ప్రత్యేక చట్టాలు ప్రవేశ పెట్టాలి. కచ్చితంగా అమలు చేయాలి. నేరస్తులు తప్పుపించుకునే పరిస్థితి చట్టాల్లో ఉంటే మళ్లీ ఇటువంటి సంఘటనలు జరిగే అవకాశం ఉంది.

– డాక్టర్ పి.సౌమ్యశ్రీ, పొన్నాడ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్



పటిష్టమైన చట్టాలు తీసుకురావాలి

మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య దేశానికి సిగ్గు చేటు. నాగరిక సమాజానికి ఈ సంఘటన పెద్ద సవాల్. దేశంలో బాలికలపై లైంగిక దాడులు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు అనేకం జరుగుతున్నాయి. చట్టాల్లో లోపాల వల్ల దోషులు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. పటిష్టమైన చట్టాలు తీసుకురావాలి

– సనపల ప్రత్యూష, కుశాలపురం, విశాఖపట్నం, ఆంధ్రామెడికల్ కళాశాల చివరి ఏడాది ఎంబీబీఎస్ విద్యార్థిని



కాలి బాటలతో.. అధిక దిగుబడులు



వరిలో కాలిబాటలు తీస్తున్న రైతులు

- వరి పంటలో లాభసాటి
- ఎకరానికి నాలుగు బస్తాల అదనపు రాబడి

ఎచ్చెర్ల: రైతులు సాగులో మెలకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించవచ్చు. అదనపు ఖర్చు అని భావించకుండా వరి పంటలో కాలిబాటలు ఏర్పాటు చేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చు. ఖరీఫ్ వరి పంటలో కాలి బాటలు వేయడానికి ఎకరానికి సుమారు రూ.800 ఖర్చయితే నాలుగైదు బస్తాల దిగుబడిని అదనంగా పొందవచ్చు.

అనేక ప్రయోజనాలు..

- ప్రతీ రెండు మీటర్లకు ఒక అడుగు వెడల్పున గట్ల పక్కనుంచి ఒక అడగు ఖాళీ ఉండేలా వరి పంటలో కాలి బాటలు వేయాలి.
- వరి మొదళ్లకు గాలి, వెలుతురు బాగా తగిలి చీడపీడలు త్వరగా ఆశించకుండా ఉంటాయి.
- బాటలకు ఇరుపక్కలా ఉన్న కుదురులు అధికంగా దుబ్బు చేస్తాయి.
- ప్రతిరోజూ బాటల వెంబడి నడుస్తూ పంటలో తెగుళ్లు గుర్తించడానికి, కలుపు మొక్కలను ఏరివేయడానికి వీలవుతుంది.
- ఎరువులు సక్రమంగా జల్లుకోవచ్చు.
- పంటలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేయాల్సిన అవసరముంటే ముందుగా తెగులుసోకిన చోట మందులను పిచికారీ చేసి తర్వాత మిగిలినచోట చేయవచ్చు.
- బాటల వెంబడి ఎలుకల నివారణ చర్యలు చేపట్టడానికి వీలవుతుంది.
- బాటలు పక్కన ఉన్న దుబ్బులు మూడు, నాలుగు పిలకలు అధికంగా చేయడంతో పాటు, బాటలు వెంబడి తీసిన మొనల ఖాళీ స్థలంలో నాట్లు వేయడం వల్ల ఎకరానికి 300 నుంచి 375 కిలోల వరకు దిగుబడిని అదనంగా పొందవచ్చు.

చీడపీడలను గుర్తిస్తున్నాం



గతంలో కాలిబాటలు వేయడం వల్ల అదనపు ఖర్చుగా భావించేవాళ్లం. వ్యవసాయ అధికారులు చెప్పినట్లు బాటలు తీయడం వల్ల ప్రతిరోజూ పొలంలోకి దిగి పరిశీలించడం వల్ల చీడపీడలు, ఎలక్కొట్టుడు గురించి ముందుగానే తెలుసుకోగలుతున్నాం.

– పిన్నింటి రాముడు, రైతు, మురపాక

రైతుల్లో అవగాహన పెరిగింది

కాలిబాటలు వేయడం వల్ల ఉపయోగకరంగా ఉంటుందని చెప్పినా రైతులు వినిపించుకునే వారు కాదు. గతంతో పోల్చుకుంటే ఇప్పుడు రైతుల్లో చాలామార్పు వచ్చింది. ప్రతీఒక్కరు వెద చల్లిన, నాట్లు వేసిన పొలాల్లో కాలాబాటలు వేస్తున్నారు. వీటివల్ల రైతులు అదనపు దిగుబడిని సాధించవచ్చు.

– సురేష్‌కుమార్, ఏఓ, ఎచ్చెర్ల

నిస్వార్థ సేవకు ప్రతిరూపం మదర్ థెరిసా



శ్రీకాకుళం అర్బన్: మదర్‌థెరిసా విగ్రహానికి నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా భారతరత్న మదర్ థెరిసా నిలుస్తారని హర్షవల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథం నాయుడు అన్నారు. థెరిశా 114వ జయంతిని శ్రీకాకుళంలోని గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అభాగ్యులకు సేవలందించి వారి జీవితాలను ఉద్ధరించేందుకు మదర్‌థెరిసా చూపిన బాట ప్రపంచానికి ఆదర్శనీయమన్నారు. సేవలోనే మానవత్వం ఉందని ఆమె చాటి చెప్పారని పేర్కొన్నారు. విదేశానికి చెందిన వ్యక్తి భారతదేశంలోని అభాగ్యులకు సేవలందించి అమ్మగా గుర్తింపు పొంది నోబెల్ శాంతి బహుమతి పొందారని గుర్తు చేశారు. కార్యక్రమంలో విగ్రహ దాతలు డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, హర్షవల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వావిలిపల్లి జగన్నాథంనాయుడు, క్లబ్ చైర్మన్ హారికప్రసాద్, గాంధీ మందిర్ కమిటీ ప్రతినిధులు ప్రొఫెసర్ విష్ణుమూర్తి, నటుకుల మోహన్, పొన్నాడ రవికుమార్, డాక్టర్ బాడాన దేవభూషణ రావు, పందిరి అప్పారావు, గుత్తు చిన్నారావు, తర్లాడ అప్పలనాయుడు ఉన్నారు.

అన్నదానం

మదర్ థెరిశా జయంతి సందర్భంగా మెహర్‌నగర్‌లోని మదర్ థెరిసా హోమ్‌లో మిషనరీస్ ఆఫ్ చారిటీలో వృద్ధులు, మానసిక వికలాంగులకు లయన్స్‌క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో అన్నదాన వితరణ చేపట్టారు. క్లబ్ అధ్యక్షులు



శ్రీకాకుళం అర్బన్: అన్నదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ.. సేవామూర్తి, అందరికీ స్ఫూర్తి ప్రదాత థెరెసా జన్మదినోత్సవం సందర్భంగా ఆమె సేవలను మనమంతా స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ పైడి సింధూర, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్ క్లబ్ ప్రతినిధులు బాడాన దేవభూషణరావు, మెంటార్ నటుకుల మోహన్, కోశాధికారి జోగి భారతి పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే పార్కులో..

శ్రీకాకుళం కల్చరల్: బాదుర్లుపేటలోని కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే పార్కులో మదర్ థెరిసా జయంతి వేడుకలు జరిగాయి. ఆమె విగ్రహానికి దాత గుత్తు సరస్వతమ్మ, బీసీ సంఘం అధ్యక్షులు బేగ్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాడాన దేవభూషణరావు, కృష్ణారావు, గుత్తు చిన్నారావు, ఎల్.నాగరాజు, కన్నబాబు, పసగాడ రామకృష్ణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



శ్రీకాకుళం కల్చరల్: మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

రూల్‌ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి



సమావేశంలో పాల్గొన్న దళిత సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో రూల్‌ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి దళిత సంఘాల నాయకులు అన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళ వికలాంగుల మైనార్టీల రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకుండా రాజకీయ సిఫార్సులతో నియామకాలు చేయడం, అవినీతి అక్రమాలపై కొంతకాలంగా జిల్లా దళిత ఆదివాసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తున్నట్టు చెప్పారు. దళిత ఆదివాసీ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో శ్రీకాకుళం అంబేడ్కర్ విజ్ఞాన మందిర్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంతకాలంగా అంబేడ్కర్ యూనివర్సిటీ పాలక మండలి అనుమతి లేకుండా 2019 నుంచి 2023 జనవరి వరకూ జరిగిన నియామకాలు, ప్రమోషన్లపై సమగ్ర విచారణ జరిపించాలని ఆందోళన చేస్తున్నామన్నారు. అయితే ఏటువంటి ఫలితం లేకపోవడంపై వర్సిటీ అధికారులపై మండిపడ్డారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనెల అప్పారావు, సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గణేష్, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి బైరి ధనరాజ్, అంబేడ్కర్ చైర్ సాధన సమితి జిల్లా కన్వీనర్ టి.రమణ, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రాకోటి రాంబాబు, సల్లా రాజు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం



నాగేశ్వరరావును సత్కరిస్తున్న గ్రామస్తులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, తబలా కళాకారులు మణిపాత్రుని నాగేశ్వరరావును సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా జొన్నలపాడు గ్రామంలో సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చొదరి దుర్గారావు, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఊరూరా అంగరంగ వైభవంగా సోమవారం జరిగాయి. రాధాకృష్ణ ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో కూడా అష్టమి వేడులను నిర్వహించారు. పిల్లలను చిన్ని కృష్ణుడుగా, వెన్న దొంగగా, గోపికలుగా, రాధాకృష్ణులుగా తల్లిదండ్రులు అలంకరించారు. పిల్లలు చేసిన సందడిని చూసి కన్నవారు మురిసిపోయారు. అలాగే గ్రామాల్లో చిన్ని కృష్ణుడికి ఊయల సేవ, ఉట్టికొట్టే ఉత్సవాలను ఘనంగా చేపట్టారు. ఉట్టికొట్టేందుకు యువకులు, చిన్నారులు పోటీపడ్డారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు జరిగాయి. ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు భాగస్వాములయ్యారు.

–సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళం వేంకటేశ్వర స్వామి కమిటీ సభ్యుల తిరువీధి



శ్రీకాకుళం కల్చరల్: గుడివీధి ఉమారుద్రకోటేశ్వరాలయంలో వేణుగోపాలునికి పూజలు



పీఎన్‌కాలనీ వరసిద్ధి వినాయక ఆలయంలో శ్రీకృష్ణవేషధారణలో చిన్నారులు



ఎచ్చెర్ల: చిన్నారికి బహుమతి అందజేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం కల్చరల్: జాయికిడ్స్‌లో రాధాకృష్ణుల ఊయల వేడుక



శ్రీకాకుళం అర్బన్: గూనపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల వేషధారణలు



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలోని ఇస్కాన్ జగన్నాథ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



జి.సిగడాం: ఆనందపురంలో కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: హయాతినగరంలో శ్రీకృష్ణుని పూజలు



గార: అంపోలులో ఉట్టికొట్టే కార్యక్రమం



శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళంలోని కృష్ణాపార్కు వద్ద శ్రీకృష్ణునికి పూజలు



గార: జొన్నలపాడు బృందావనంలో మహిళల భగవద్గీత పారాయణం



శ్రీకాకుళం కల్చరల్: ఇస్కాన్ మందిరంలో ఉట్టి సంబరం



శ్రీకాకుళం న్యూకాలనీ: రవీంద్రభారతి పాఠశాలలో చిన్నారుల వేషధారణలు



శ్రీకాకుళం అర్బన్: కృష్ణుడు, రాధ, రుక్మిణి వేషధారణలో కమలానివాస్ ప్రీస్కూల్ చిన్నారులు



రణస్థలం: కోష్టలోని రాధాగోవింద మందిరంలో అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు